క్లుప్తంగా

పట్టణ పద్మశాలి సంఘం కార్యవర్గం ఎన్నిక



కొడకండ్ల: కొడకండ్ల పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం మండలకేంద్రంలోని పద్మశాలీ మార్కండేయ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారిగా మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పసునూరి మధుసూదన్ సమక్షంలో రెండేళ్ల పాటు కొనసాగే కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా చెన్న ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా పొన్నం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా రాపోలు భాస్కర్, పసునూరి సత్యనారాయణ, చెన్న విష్ణు, కోశాధికారిగా దాసరి మధుసూధన్, కార్యదర్శులుగా ఎన్నం సత్తయ్య, పసునూరి శ్రీనివాస్‌లు, ఆడిటర్‌గా మసురం మనోహర్, ముఖ్య సలహాదారులుగా రాపోలు రాందాస్, రాజు, వెంకటనారాయణ, ఉప్పలయ్య, మధుసూదన్, వెంకటేశ్వర్లు, రమేష్, పాండురంగం, దొర్నం ప్రభాకర్, నవీన్‌కుమార్ ఎన్నికయ్యారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



బచ్చన్నపేట: మండలంలోని బండనాగారంలో శాలివాహన సంఘం నాయకులు నిర్మిస్తున్న నూతన ఎల్లమ్మ దేవాలయానికి గ్రామ మాజీ ఉప సర్పంచ్, బీఆర్‌ఎస్ నాయకులు ఎండి. జహంగీర్ రూ.20 వేల విరాళాన్ని గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లింలు భాయ్‌భాయ్ అని అన్నారు. హిందూ దేవాలయాలకు తనవంతు కృషి చేస్తున్నానని తెలిపారు. నాయకులు ఇజ్జగిరి రాములు, కరుణాకర్, నరేష్, పర్వ రాములు, నిడిగొండ సత్తయ్య పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



బచ్చన్నపేట: కొడవటూర్‌లో ఇటీవల మృతి చెందిన గంగం మధుసూదన్‌రెడ్డి జ్ఞాపకార్థం జిల్లా స్థాయి స్మారక క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు దాత గంగం సుగుణాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాట్లాడారు. మొదటి బహుమతి రూ.15,116లు, ద్వితీయ బహుమతి రూ.7,516లను అందిస్తామని చెప్పారు. ఈ పోటీల్లో 20 జట్లు పాల్గొంటున్నాయని, ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొనాలని కోరారు. గంగం సుమన్‌రెడ్డి, శ్రీకాంత్, బాబు, జలేందర్ రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, చింటు, రఘు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

పాలకుర్తి టౌన్: ఈ కుబేర్‌లోని పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తు యూఎస్‌పీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం సాయంత్రం 4 గంటలకు జిల్లా ట్రెజరీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కుబేర్‌లోనిపెండిగ్ బిల్లులు, నెల మొదటి తేదీన వేతనం, పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

దేవునిగుట్టను విధ్వంసం చేసే యత్నాలు విరమించుకోవాలి



దేవరుప్పుల: చారిత్రాత్మకత విశిష్టత కలిగిన దేవునిగుట్టను విధ్వంసం చేసేలా తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన క్వారీ అనుమతులను సత్వరమే విరమించుకోవాలని టీపీసీసీ సభ్యులు డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణనాయక్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కడవెండి శివారులో కొనసాగుతున్న శ్రీ వానకొండయ్య లక్ష్మీనర్సింహ్మస్వామి జాతర పురస్కరించుకొని ఆయన సతీమణి ఉమ్మడి వరంగల్ జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ ధన్వంతితో గుట్టపైకి రాగా ఆలయ పూజారి బీట్కూరి సంపత్‌కుమారాచార్యులు ప్రత్యేక అభిషేక పూజలు చేసి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోటు బడ్జెట్‌తో పరిపాలన కొనసాగిస్తున్న కేసీఆర్ సర్కార్ ఆదాయం కోసం దేవునిగుట్టలను తొల్చేందుకు వెనుకాడడంలేదని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనల పేరిట గుట్ట విధ్వంసరక చర్యలను మంత్రి దయాకర్‌రావు నిలువరించాలని డిమాండ్ చేశారు.

‘కంటి వెలుగు’ను వినియోగించుకోవాలి

● కలెక్టర్ శివలింగయ్య

జనగామ రూరల్: అంధత్వ నివారణకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ‘కంటి వెలుగు’ శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కలెక్టర్ శివలింగయ్య అన్నారు. పట్టణ పరిధి 16వ వార్డు, జనగామ మండం శామీర్‌పేటలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కంటి వెలుగు ద్వారా ఇప్పటి వరకు నిర్వహించిన పరీక్షలు, అందజేసిన అద్దాల వివరాలు తెలుసుకున్నారు. వైద్య పరీక్షలకు వచ్చే వారికి అవసరమైన వసతులు కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ ఎ.మహేందర్, డాక్టర్ దేవి, మెడకల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేటలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శివలింగయ్య

నిరుపేదలకు కంటి వెలుగులు

దేవరుప్పుల : గ్రామీణ ప్రాంత నిరుపేదలకు కంటి వెలుగులు ప్రసాదించడం హర్షణీయమని వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ధరావత్‌తండాలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పల్లెల ముంగిట ఉచితంగా అందిస్తున్న వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ గేమా నాయక్, వైద్యులు అనిల్‌కుమార్, ఆప్తాల్మిక్ బొబ్బిలి, శిబిర కోఆర్డినేటర్ భాగ్య, హెచ్‌ఎం ప్రభాకర్, బిచ్చా, దేవానాయక్ ఉన్నారు.

కోనాయిచలంలో..

జఫర్‌గఢ్: కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సర్పంచ్ సొంటిరెడ్డి సంపత్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కోనాయిచలంలో కంటి వెలుగు క్యాంపును సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. డాక్టర్ జయప్రకాశ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో గ్రామాలు



ప్రశంసాపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య



అవార్డులు అందుకున్న ప్రజా ప్రతినిధులు

స్టేషన్‌ఘన్‌పూర్: సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి పథకంతో గ్రామాలు ప్రగతిపథంలో నడుస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందుల రేఖ అధ్యక్షతన నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్.. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ పంచాయతీలకు ప్రతి నెలా నేరుగా నిధులు అందిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ ప్రగతిపథంలో పయనిస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, ఎంపీఓ సుధీర్, ఘన్‌పూర్ సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు తిరునగరి శ్రీకాంత్, సత్యనారాయణ, సీఐ రాఘవేందర్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు

జనగామ రూరల్: గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలని.. పల్లెలు అభివృద్ధి చెందితేనే అన్ని రంగాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయని ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులకు అవార్డులు అందజేశారు. ఎంపీడీఓ హసీం, ఎంపీఓ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత

జనగామ రూరల్: రంజాన్ మాసం పురస్కరించుకొని గురువారం ఏక్ మినార్ మక్కా మసీద్ అధ్యక్షుడు జమాల్ షరీఫ్ పేద ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, నాయకులు అర్షద్ ఉల్ రహమాన్, రఫి, అబ్దుల్ మనాన్ ఉన్నారు.



నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలి



రామచంద్రాపూర్‌లో పార్టీ గద్దె వద్ద దశమంతరెడ్డి

బచ్చన్నపేట: రాష్ట్రంలో నియంతృత్వ, కుటుంబ పాలన సాగుతోందని, దీనికి చరమ గీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. పార్టీ ‘స్వశక్తికరణ్’ కార్యక్రమంలో భాగంగా గురువారం రామచంద్రాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీతో రేయింబవళ్లు కష్టపడి చదివిన నిరుద్యోగ యువతకు అన్యాయం జరిగిందన్నారు. ప్రజా సమస్యలు విస్మరించిన తెలంగాణ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చేప్పాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు కేవీఎల్‌ఎన్.రెడ్డి, ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బళ్ల శ్రీనివాస్, ముక్కెర తిరుపతిరెడ్డి, దొంతుల చెంద్రమౌళి, సద్ది సోమిరెడ్డి, జూకంటి గణేష్, బంగారు మహేష్, గద్దరాజు, కరుణాకర్‌రెడ్డి, రమేష్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరుణుడి గండం.. ముందస్తు కోతలు



పచ్చి పైరును హార్వెస్టర్‌తో కోస్తున్న రైతు

తరిగొప్పుల: రాష్ట్ర వ్యాప్తంగా శుక్ర, శనివారాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో మండలంలో కొందరు రైతులు ముందస్తుగా వరి కోతలు చేపట్టారు. ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు మండలకేంద్రం శివారు ఎన్యానాయక్‌తండాకు చెందిన ముడావత్ గణేష్ నాయక్ వరి ధాన్యం గింజలు రాలిపోవడంతో మిగిలిన కాస్తన్ని గింజలను కాపాడుకోవాలని గురువారం హార్వెస్టర్ సాయంతో పచ్చి వరి పైరును నూర్పిడి చేపట్టాడు.

ఖాళీ బిందెలతో మహిళల నిరసన

తరిగొప్పుల: తాగునీటి కోసం గురువారం మండల కేంద్రంలోని 14 వార్డులో మహిళలు హుస్నాబాద్ -జనగామ రహదారిపై ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 రోజులుగా తాగునీరు సరఫరా కావడంలేదన్నారు. వ్యవసాయ బోరు మోటార్ల నుంచి నీటిని తెచ్చుకుంటున్నామని.. దీంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాపోయారు. పాలకులకు తాగునీటి సమస్యను విన్నవించుకున్నా పట్టించుకున్న వారే లేరని వాపోయారు. కార్యక్రమంలో బాషబోయిన అంజమ్మ, సుంకరి సరిత, సుంకరి కనుకవ్వ, నందనబోయిన మల్లవ్వ, కనకలక్ష్మి, స్వరూప, సుంకరి బాలలక్ష్మి, బాషబోయిన సునీత, సుంకరి రమ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఆందోళన

లింగాలఘణపురం: మండలంలోని క్లొం డబుల్‌బెడ్రూం ఇళ్లలో అనధికారికంగా నివాసం ఉంటున్న కాలనీలో గత రెండు నెలలుగా తాగునీరు, విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో గురువారం కాలనీవాసులు ఖాళీ బిందెలతో తాగునీటి కోసం పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వంశీధర్‌తో వాగ్వాదానికి దిగారు. నీరు, కరెంట్ ఎందుకు బంద్ చేశారని ప్రశ్నించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను బంద్ చేసినట్లు కార్యదర్శి చెప్పడంతో కొద్దిసేపు ఆందోళన చేశారు. అనంతరం కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. సీపీఎం మండల కార్యదర్శి కరుణాకర్, నాయకులు దేవదానం, కాలనీవాసులు సుజాత, శోభ, మేరీ, కవిత, లావణ్య, రవళి పాల్గొన్నారు.



తరిగొప్పుల: నిరసన తెలుపుతున్న మహిళలు

రైతులకు నష్టపరిహారం అందించాలి

జనగామ రూరల్: ఇటీవల కురిసిన అకాల వర్షాలు, ఈదురుగాలులతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట చేతికందే సమయంలో అకాల వర్షాలు రైతులను ఆగమాగం చేసి తీరని నష్టాన్ని మిగిల్చాయని అన్నారు. తక్షణమే పంటల నష్టాన్ని అంచనావేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు. అధికారులు కంటి తుడుపు చర్యలు చేపట్టకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, బొట్ల శేఖర్, సభ్యులు గోపి ప్రకాష్, బీరయ్య, కనకాచారి పాల్గొన్నారు.

సామాజిక న్యాయానికి సమరం అనివార్యం



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

దేవరుప్పుల: తరతరాలుగా పోరాడి సాధించుకున్న రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం నీరుగార్చేందుకు కుట్రలు చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ ఆరోపించారు. గురువారం మండలంలోని సింగరాజుపల్లి అల్లూరి సీతారామరాజు స్మారక విగ్రహం వద్ద సీపీఎం జన చైతన్య యాత్ర వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలు రిజర్వేషన్లను కోల్పోవాల్సి వస్తుందన్నారు. దేశంలో బీజేపీ ప్రభావితం లేని రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలని నిర్వీర్యం చేసేందుకు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించాలన్నారు. ఈ నెల 27న జనగామలో తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు కాసర్ల యాదిరెడ్డి, గడ్డం యాదగిరి, రాములు, ఉప్పలయ్య, ప్రణయ్, ఎల్లయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

‘బీజేపీపై పోరాటమే’

రఘునాథపల్లి: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోతే ఇక బీజేపీ పై పోరాటాలేనని ఎమ్మార్పీస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బురి సతీష్ అన్నారు. చత్తీస్‌గఢ్ దండకారణ్యం నుంచి ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగ సంగ్రామ పాదయాత్ర 18వ రోజైన గురువారం రఘునాథపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా కోకన్వీనర్ జేరిపోతుల సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణ చేపట్టకపోవడంతో మాదిగలు తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజశేఖర్, ఉపేందర్, కుమార్, రవి, సురేందర్, ఎల్లయ్య, సందీప్, నరసయ్య, రమేష్, వీరు నాయక్, కరుణాకర్, ముఖేష్, చైతన్య, సురేష్, నర్సింగరావు, ఈశ్వర్, రాంబాబు ఉన్నారు.

పోషక విలువలపై అవగాహన అవసరం



జఫర్‌గఢ్: మాట్లాడుతున్న సీడీపీఓ ఫ్లోరెన్స్



తరిగొప్పుల: ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీలు

జఫర్‌గఢ్: పోషక విలువలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సీడీపీఓ ఫ్లోరెన్స్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోషక విలువలపై కిషోరబాలికలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కిషోర బాలికలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోకపోవడం వల్ల రక్తహీనత సమస్య వస్తుందన్నారు. చిరుధాన్యాల్లో అధిక పోషక విలువలు ఉంటాయని, వాటిని ఎక్కువగా తీసుకుంటే రక్తహీనతను నివారించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత, హెచ్‌ఎం గణేష్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు జగదీశ్వరి, రాజకళ, రాజేశ్వరి, ఉమ, అమృత, నాగమణి, సోమలక్ష్మి పాల్గొన్నారు.

చిరు ధాన్యాలపై అవగాహన

తరిగొప్పుల: పోషణ పక్షం-ఇంటింటా పోషణ సంబురాల్లో భాగంగా చిరు ధాన్యాల ఆహారం తీసుకోవడం వలన కలిగే లాభాలపై గురువారం అంగన్‌వాడీ టీచర్లకు ఐసీడీఎస్ సీడీపీఓ రమాదేవి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జలు, జొన్నలు, కొర్రలు, వరిగెలు, రాగులు, కుసుములు, అరికెలు, అండు కొర్రలు, సాములు, ఊదలు వంటి చిరుధాన్యాల ఉపయోగాలు తెలియజేశారు. అనంతరం పిల్లలు, బాలికలు, మహిళలను పోషణ లోపం నుంచి విముక్తి చేస్తూ, ఆరోగ్యవంతులను చేస్తామని మాటిస్తున్నామని అంగన్‌వాటీ టీచర్లచే ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు, ప్రేమ వివాహాలపై జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ప్రతినిధి రంజిత్ కుమార్ అంగన్‌వాడీ టీచర్లకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఏసీడీపీఓ విక్టోరియా రాణి తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా కృషి

జనగామ రూరల్: గ్రామాల్లో అంగన్‌వాడీ పరిధిలోని పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.పుష్ప అన్నారు. గురువారం మడలంలోని పెంబర్తిలో పోషణ మాసం పురస్కరించుకొని గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఏఎన్‌ఎమ్ అంజుమ్,టీచర్లు అనిత, నాగలక్ష్మి, శ్రీదేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి



పాలకుర్తి టౌన్: నివాళులర్పిస్తున్న నాయకులు

రఘునాథపల్లి: భగత్‌సింగ్ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. మండల కేంద్రంలో గురువారం భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని సీపీఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాసాని పుల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాజు మాట్లాడారు. బీజేపీ మతోన్మాదాన్ని ఐక్యంగా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. పొదల నాగరాజు, గంగాపురం మహేందర్, ఆంజనేయులు, దావీద్, లవకుమార్, రాము, నాగేష్, స్వరూప, రాజేశ్వరి, సాంబరాజు, వెంకటేశ్వర్లు, రాధిక పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్: సామ్రాజ్యవాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలను ముందుకు తీసుకెళ్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని సీఐటీయూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీఐటీయూ నాయకులు జి సారయ్య, సమ్మయ్య, శ్రీను, కుమార్, మహబూబ్, పరుశరాములు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

జఫర్‌గఢ్: జఫర్‌గఢ్: రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎంతో వెనుకబడి ఉన్న రజకుల సంక్షేమాన్ని పాలకులు పట్టించుకోవడం లేదు.. సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఏదునూరి మదార్ అన్నారు. జిల్లా కేంద్రంలో వచ్చేనెల 26, 27 తేదీల్లో నిర్వహించే సంఘం రాష్ట్ర మహాసభలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను మండల కేంద్రంలో గురువారం కమిటీ బాధ్యులకు అందజేశారు. కార్యక్రమంలో జ్యోతి యాకయ్య, నల్లతీగల చిరంజీవి, జ్యోతి అంజయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఆహ్వాన పత్రాలు అందజేస్తున్న మదార్

సంక్షిప్త సమాచారం

అన్నదానం



స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రానికి చెందిన లయన్స్‌క్లబ్ సభ్యుడు మాచర్ల సత్యనారాయణ ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందగా అతడి స్మారకార్థం ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం పేదలకు అన్నదానం చేశారు. క్లబ్ జిల్లా గవర్నర్ కన్నా పరుశరాములు, క్లబ్ మాజీ గవర్నర్ కేసీ జాన్‌బన్నీ, ఎండీ.ఖాజామోహినొద్దీన్, డాక్టర్ ఆర్‌డీ చారి తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఎల్లప్పుడూ అండగా ఉంటున్నారని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి అన్నారు. మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన పార్టీ కార్యకర్త దాచేపల్లి శ్రీనివాస్ కుటుంబానికి పొన్నాల పంపించిన బియ్యాన్ని ఆయన అందించారు. ఎల్లయ్య, రాజయ్య, నర్సింగారావు, మల్లేష్, వెంకటేష్, మల్లయ్య, యూసూబ్ ఉన్నారు.

పరామర్శ

జఫర్‌గఢ్: వడ్డెగూడెమ్‌కు చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికాయల వరుణ్ నానమ్మ వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజయ్య పార్టీ బృందంతో కలిసి గురువారం వడ్డెగూడెం చేరుకొని బాధిత కుటుంబీకులను పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, స్రవంతి మొగిళి, కుమార్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

చిల్పూరు: మాదారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బాల్నె నాగరాజు ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న కారంకి ఫౌండేషన్, గాడ్స్ అండ్ గాడ్స్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో దాతల నుంచి సేకరించిన రూ. 10వేల చెక్కును గురువారం అందజేశారు. సంఘం సభ్యులు కారంకి శివనారాయణగౌడ్, వంగ రాములు, మోర్ల ఏడుకొండలు, మద్దెల హరీష్‌గౌడ్, పల్లె వెంకటేష్, గౌడసంఘం పెద్దలు రాజయ్య, గట్టుమల్లు, శ్రీనివాస్ ఉన్నారు.

భవన నిర్మాణానికి స్థలం చదును

చిల్పూరు: లింగంపల్లిలో మహిళా కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం గురువారం సర్పంచ్ ఏదునూరి రవీందర్ స్థల చదును పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భవన నిర్మాణానికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి రూ.10లక్షలు మంజూరు చేశారన్నారు.

పత్తి దగ్ధం



చిల్పూరు: కుటుంబ యజమానికి ఆరోగ్యం బాగా లేక పోవడంతో ఆస్పత్రికి తీసుకెళ్లి వచ్చే సరికే ప్రమాదవశాత్తు పత్తి దగ్ధమైంది. ఈ ఘటన మండలంలోని మల్కాపూర్ పంచాయతీ పరిధిలోని కొత్తపల్లెలో గురువారం చోటుచేసుకుంది. బాధిత రైతు కీసర జగన్‌మోహన్‌రెడ్డి-రేణుకల కథనం ప్రకారం.. గత రెండు రోజుల నుంచి పత్తికి ధర పలుకుతుండడంతో గురువారం మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధమవగా జగన్‌మోహన్‌రెడ్డి అనారోగ్యానికి గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు హనుమకొండలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స ఇప్పించి సాయంత్రం వచ్చే సరికి ఇంట్లో నుంచి పొగలు వస్తున్నాయని చుట్టుపక్కల వారు తెలుపగా లోనికి వెళ్లి చూస్తే ప్రమాదవశాత్తు పత్తి దగ్ధమై కనిపించింది. వెంటనే కాలిపోతున్న పత్తిని దూరం చేసే సరికే రూ. 40 వేల వరకు నష్టం వాటిల్లింది.

అధ్యాపకుడు వెంకట్‌రెడ్డికి డాక్టరేట్



జనగామ రూరల్: ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధ్యాపకుడు తుడి వెంకట్‌రెడ్డికి ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ‘రూరల్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్, విత్ స్పెషల్ రిఫరెన్స్ టూ ఇంప్లిమెంటేషన్ ఇఫ్ ఇందిరా క్రాంతి పథకం’ అనే అంశంపై ఓయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ సి.అరుణజ్యోతి ఆధ్వర్యంలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య ఆయనను అభినందించారు.

స్నేహితుల చేయూత

బచ్చన్నపేట: మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన సుబ్బూరు వెంకటేష్ కుటుంబానికి టెన్త్ బ్యాచ్ స్నేహితుహితులు గురువారం రూ.30వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మదూరి వెంకటేష్, నీల కుమారస్వామి, దేవరకొండ బలరాం, గొట్టె కరుణాకర్, కవ్వం కరుణాకర్‌రెడ్డి, కొత్త శ్రీనివాస్, పందిపెల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను విస్మరించిన ప్రభుత్వం

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను విస్మరించినదని, దీంతో దినదినం నిరుద్యోగులు పెరుగుతున్నారని బీజేపీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బళ్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేక పోయిందని, అసమర్థ ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారని విమర్శించారు. పలు సమస్యల పరిష్కారానికి ఈ నెల 25న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న మహా ధర్నాకు రాష్ట్ర వ్యాప్తంగా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

భూమి పూజ



పాలకుర్తి: మల్లంపల్లిలో పంచాతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో గురువారం బీరప్ప గుడి నిర్మాణానికి జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు భూమి చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోశాల వెంకన్న, కుర్మ సంఘం నాయకులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థుల పోలీస్‌స్టేషన్ సందర్శన



లింగాలఘణపురం: మండలంలోని చీటూరు, కస్తూర్బా గాంధీ పాఠశాలల విద్యార్థులు 5ఈ చాంపియన్ వ్యవస్థాపకుడు కేశిపెద్ది నర్సింహరాజు ఆధ్వర్యంలో గురువారం పోలీస్‌స్టేషన్ సందర్శించారు. పోలీస్‌ల విధులు, బాధ్యతలు, పౌరుల బాధ్యత, వివిధ సెక్షన్లు, నేరాలు, శిక్షలు, పోలీస్‌శాఖలో ఉద్యోగాలు, తదితర అంశాలకు సంబంధించిన విషయాలను ఎస్సై ప్రవీణ్ వివరించారు.